www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 16 డిసెంబర్ 2023
5
తిరుపతి



నేడు, రేపు తిరుపతి బాలోత్సవం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

ఈనెల 16, 17 తేదీల్లో రెండు రోజులపాటు తిరుపతి నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో పిల్లల పండగ జరగనుందని తిరుపతి బాలోత్సవ కమిటీ కన్వీనర్ ఎం.నాగార్జున ఓ ప్రకటనలో తెలిపారు. రెండురోజులపాటు 29 అంశాలతో 4 విభాగాలుగా హైస్కూల్ స్థాయి వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి తిరుపతి ఎమ్మెల్యే, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఎస్వీ పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

చిత్తూరులో..

తూతూమంత్రంగా నిర్వహణ

చంద్రగిరిలో..

బెదిరేది..లే..!

తగ్గేది లే..!

సచివాలయ ఉద్యోగులతోనా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ

మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే మరుగుదొడ్లు కడిగిస్తారా..?

డిమాండ్లు పరిష్కరించేవరకూ సమ్మె

ప్రజాశక్తి -తిరుపతి టౌన్, యంత్రాంగం

అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. శుక్రవారం ఉదయం పాత మున్సిపల్ కార్యాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం సర్కిల్ చుట్టూ మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి కె వేణుగోపాల్ మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి దిగితే వైసిపి ఎమ్మెల్యేలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే నిన్నటి రోజున అంగన్వాడీల గురించి నిరసన తెలిపారన్న మాటలు వెనక్కి తీసుకోవాలన్నారు. అంగన్వాడీలకు క్షమాపణ చెప్పాలన్నారు. సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ మద్దతు ప్రకటించారు. నాయకులు పి.బుజ్జి, ఎం.జయంతి, రమేష్ పాల్గొన్నారు.

✦ గూడూరులో టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి బత్తల ప్రమీల తదితరులు సంఘీభావం ప్రకటించారని అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఎ.ఇంద్రావతి పేర్కొన్నారు.

✦ జీడీనెల్లూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు సంఘీభావంగా శుక్రవారం భోజన ఏర్పాటు చేశారు. కార్వేటినగరం, శ్రీరంగరాజపురం, వెదురుకుప్పం మండలాల నుంచి దాదాపు 350 మంది అంగన్‌వాడీలు పాల్గొన్నారని తెలిపారు.

✦ బివిఆర్ కండ్రిగలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు కత్తిరవి, టిడిపి మండల కార్యదర్శి సుధాకర్‌నాయుడు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

✦ పిచ్చాటూరులో నల్లచీరలు కట్టుకుని అంగన్‌వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని నాయకులు ఇంద్రాణి, రాజేశ్వరి హెచ్చరించారు. గుర్రాలతో తొక్కించినపుడే బెదరలేదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్, టిడిపి నేత డి.ఇలంగోవన్‌రెడ్డి మద్దతు ప్రకటించారు.

✦ వరదయ్యపాలెంలో సిఐటియు నాయకులు రమేష్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్ల సాయంతో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించాలని కలెక్టర్ తీసుకున్న నిర్ణయం అధికార అహంకారాన్ని చూపిస్తోందన్నారు.

✦ శ్రీకాళహస్తిలో మాజీ మంత్రి బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, ఆమె కోడలు రిషితారెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి వినుత కోటా సంఘీభావం ప్రకటించారు. అక్కచెల్లెమ్మలను జగన్మోహన్‌రెడ్డి రోడ్డున పడేశారన్నారు.

✦ నగరిలో జనసేన సమన్వయకర్త మెరుపుల మహేష్, కాంగ్రెస్ నాయకులు కోదండయ్య, కేశవులు, సిపిఎం, సిపిఐ నాయకులు వెంకటేష్, మహేష్ సంఘీభావం తెలిపారని యూనియన్ నాయకులు ధనకోటి మునెమ్మ తెలిపారు.

✦ రేణిగుంటలో నల్లచీరలతో నిరసన తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి, ఎంపిడిఒ, తహశీల్దార్‌కు వినతిపత్రాలు ఇచ్చారు. అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి తెరవడాన్ని దుర్మార్గమైన చర్యని మండిపడ్డారు. టిడిపి మండల అధ్యక్షులు మునిచంద్రరెడ్డి, సిఐటియు నాయకులు కె.హరినాథ్ సంఘీభావం తెలిపారు. టిడిపి నాయకులు 200 మందికి భోజనాలు పెట్టి మద్దతు ప్రకటించారు.

✦ పలమనేరులో టిడిపి అధ్యక్షులు సోమశేఖర్‌గౌడ్ సంఘీభావం ప్రకటించారు. గిరిధర్, విఆర్‌జ్యోతి, శాంతి, ఆర్.వెంకటరత్నమ్మలు ప్రసంగించారు.

✦ వి.కోటలో ఐద్వా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి సంఘీభావం క్రటించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. స్థానికుల నుంచి మద్దతు లభించింది. ఎంఆర్‌ఒ కార్యాలయం వద్ద పాటలతో నిరసన కొనసాగించారు.

✦ బంగారుపాళ్యంలో జానపద కళాకారుల రాష్ట్ర కార్యదర్శి బంగారు మురళి, సిఐటియు నాయకులు సురేంద్ర మద్దతు తెలిపారు.

– కుప్పంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ మద్దతు తెలిపారు. శాంతిపురంలో మాజీ ఎంఎల్‌సి గౌనివారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

– సూళ్లూరుపేటలో లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యం, రమేష్, జాలయ్య, సిఐటియు నాయకులు పద్మనాభయ్య, టిడిపి నాయకులు బుద్ధి విజయలక్ష్మి, జనసేన నాయకులు ప్రవీణ్ సంఘీభావం ప్రకటించారు.

✦ చంద్రగిరిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహం నుంచి ఎంఆర్‌ఒ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.వాణిశ్రీ, సిఐటియు నాయకులు జయచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను భగ్నం చేయాలని అధికారులపై ఒత్తిడి తెస్తుందన్నారు.

✦ నాయుడుపేటలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి కె.విజయమ్మ, యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి సంఘీభావం తెలిపారని ప్రాజెక్టు కార్యదర్శి శ్యామలమ్మ, నాయకులు శివకవి ముకుంద తెలిపారు.

నల్లగుడ్డలతో నిరసన

చిత్తూరు అర్బన్ : అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడాన్ని నిరసిస్తూ నల్లగుడ్డలతో నిరసన తెలిపారు. అంగన్‌వాడీలు న్యాయమైన సమస్యల పరిష్కారానికి నాలుగురోజులుగా సమ్మె చేస్తుంటే అర్ధరాత్రిలో సెంటర్ల తాళాలు పగలగొట్టడాన్ని నిరసిస్తూ చిత్తూరు ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రేమ, ఎఐటియుసి గౌరవాధ్యక్షులు ఎస్.నాగరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదేపదే చర్చల పేరుతో సమస్యలు పరిష్కారం చేయకుండా నానబెడుతోందన్నారు. దీనికి మూల్యంచెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, సిఐటియు నాయకులు సుజని ,బుజ్జి ఏఐటీయూసీ నాయకులు ప్రభావతి లతోపాటు జ్యోతి, చంద్ర రమాదేవి జరిగింది.

'ఎన్ని అవరోధాలు ఎదురైనా.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. ఉద్యోగాలు తొలగిస్తామన్నా..అంగన్వాడి కేంద్రాల తాళాలు బద్దలు కొడతామన్నా.. తొణకం..బెణకం.. మా హక్కులు, హామీలు సాధించుకు తీరుతాం.. స్వతంత్ర భారతంలో, అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో నిరసన ఓ హక్కు.. తగ్గేదెలే.. దాన్ని కాల రాసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేయడం అన్యాయం.. సర్కారు బెదిరింపులను, సమ్మె విచ్చిన్న చర్యలను ఛేదించి తీరుతాం...ఈ రోజు అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారన్న నెపంతో సచివాలయ ఉద్యోగులతో అంగన్వాడి కేంద్రాలు నడుపుతామని చెప్తున్న రాష్ట్ర ప్రభుత్వం రేపు మున్సిపల్ ఉద్యోగులు సమ్మెకు దిగితే వారి చేత మరుగుదొడ్లు కడిగిస్తారా..? సీఎం గారు మీరే గనక సచివాలయ ఉద్యోగుల చేత వారం రోజులు పాటు అన్ని అంగన్వాడి కార్యకలాపాలు సాగిస్తే అంగన్వాడీలమంతా మీరిచ్చే వేతనాలే తీసుకుంటాం.. మీరు చెప్పినట్లే వింటాం' అని అంగన్‌వాడీలు సవాలు విసురుతున్నారు. జగన్ సర్కార్ కు వ్యతిరేకంగా తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సిఐటియు, ఐఎఫ్టియు అనుబంధ సంఘాల అంగన్వాడి నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. అంగన్వాడీల పట్ల జగన్ సర్కారు వ్యవహరిస్తున్న తీరుపై అంగన్వాడి లభిప్రాయాలు వారి మాటల్లోనే..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి, తిరుపతి టౌన్

సర్కార్‌కు 7 రోజుల ఛాలెంజ్: స్వర్ణ

ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తున్నాం. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధులుగా పనిచేశాం. అత్తెసరు వేతనాలతోనే అద్దె బతుకులు బతుకుతున్నాం. మా న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించమంటే సచివాలయ ఉద్యోగులను పంపి అంగన్వాడీ కేంద్రాల తాళాలు బద్దలు కొడతారా. సీఎం గారు మీకో ఛాలెంజ్..!! సచివాలయ ఉద్యోగులతో వారం రోజులపాటు అంగన్వాడి కేంద్రాలను నిర్వహిస్తే మీరు చెప్పినట్టే వింటాం.

ప్రభుత్వ స్పందన దిగ్భ్రాంతికరం: స్వరాజ్యలక్ష్మి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో వర్కర్లు, ఆయాలు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నాం. పోరాటం ద్వారా నైనా పరిష్కరించుకుందామని సమ్మెకు దిగితే.. దిగి రావాల్సిన ప్రభుత్వం మాపై ఉక్కు పాదం మోపడం దిగ్భ్రాంతికరం. ప్రభుత్వ తీరు మారాలి. నిత్యావసర ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలి.

పని ఒత్తిడితో అంగన్వాడీల మృతి: కౌసల్య

అంగన్వాడీలపై రోజురోజుకూ పెరుగుతున్న పని ఒత్తిడి కారణంగా మానసికంగా అలసిపోతున్నారు. హృద్రోగాలకు గురై అశువులుబాస్తున్నారు. ఓ వైపు పని ఒత్తిడి..మరోవైపు కుటుంబ పోషణ.. వెరసి అంగన్వాడీల మతికి కారణం అవుతున్నాయి.

సమ్మె నిలపం -పోరాటం ఆపం: హారిక

సర్కారు ఎన్ని కుట్రలు చేసినా.. బెదిరింపులకు పాల్పడినా మేం సమ్మె ఆపేది లేదు పోరాటం నిలిపేది లేదు. మరింత ఉధతంగా సమ్మెను కొనసాగిస్తాం. అంగన్వాడీల హక్కులను సాధించుకుని తీరుతాం.

సర్కారు మొండి వైఖరి మారాలి: సౌజన్య

అత్తెసరు వేతనాలతో అల్లాడిపోతున్నాం. ప్రభుత్వ ఉద్యోగులమని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదు. ముందు చూస్తే నుయ్యి..వెనుక చూస్తే గొయ్యిలా ఉంది మా పరిస్థితి. సర్కారు తీరు మార్చుకొని అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి.

కనీస వేతనం రూ.26వేలివ్వాలి : జి.గీత

అంగన్‌వాడీలకు కనీస వేతనం 26వేలివ్వాలి.. తెలంగాణా రాష్ట్రం కంటే ఎక్కువ వేతనం ఇస్తామని జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. అధికారం రాగానే విస్మరించారు. వెట్టిచాకిరీ చేయించుకుంటూ వేధింపులకు గురిచేస్తున్నారు. తెలంగాణా రాష్ట్రం కన్నా తక్కువ వేతనం ఇస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలి.

తెలంగాణ కన్నా అధిక వేతనమెక్కడ? రేవతి, సిఐటియు కార్యకర్త

తాను అధికారంలోకి వస్తే తెలంగాణ కన్నా వెయ్యి అదనంగా ఇస్తానని జగన్ హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి ఐదేళ్లు గడుస్తున్నా మాట మరిచారు. సమాన పనికి సమాన వేతనం ప్రకారం రూ.26 వేలు ఇవ్వాలని సుప్రీం చెబుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయం. పైగా వేతనాలు పెంచమని అడిగితే బెదిరింపులకు దిగడం శోచనీయం.

గ్రాట్యుటీ ఎప్పుడు ఇచ్చారు: శాంతి కుమారి

నాలుగు రోజులుగా సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు హర్షణీయం కాదు. గ్రాట్యుటీ చెల్లించాలని అంగన్వాడీలు రోడ్డెక్కితే రూ.2 లక్షలు చొప్పున చెల్లించామని సర్కారు కాకి లెక్కలు చెప్పడం శోచనీయం. అబద్దాలు చెప్పుకోవడం మానుకోవాలి.

సిఎంకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం : ఎన్.వరలక్ష్మి

బెదిరించడానికి అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొడుతున్నారు. సమస్యలు పరిష్కరించాల్సింది పోయి దౌర్జన్యం చేయడం సరికాదు..సిఎం సమస్యలను పరిష్కరించకపోతే రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం. ఎన్నికల సమయంలో న్యాయంచేయాల్సింది పోయి ఇలా విస్మరించడం తగదు.

బీగాలు బద్దలుకొట్టి..!

ఇద్దరు ముగ్గురు పిల్లలతో మమ అనిపించారు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ, బైరెడ్డిపల్లి, వి.కోట

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం నాలుగురోజులుగా సమ్మె చేస్తుంటే, పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమ్మెపై ఉక్కుపాదం మోపింది. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు సచివాలయ ఉద్యోగులకు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ బాధ్యతను అప్పగించింది. అయితే ఇద్దరు ముగ్గురు పిల్లలను పిలుచుకుని వచ్చి భోజనం పెట్టించి మమ అనిపించారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని భవాని శంకరాపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని సచివాలయ ఉద్యోగులు, డ్వాక్రా సంఘాల ద్వారా తాళాలు పగలగొట్టి శుక్రవారం తెరిపించారు. భోజన సమయానికి ప్రభుత్వ పాఠశాలలో తయారు చేసిన మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకు పెట్టేలా ఆదేశించినట్లు ఎంపిడిఒ సాయిలహరి తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఇందిర పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లిలో ఎంపిడిఒ రాజేంద్ర బాలాజీ సచివాల ఉద్యోగులతో తాళాలు పగలగొట్టారు. పిల్లకు పోషకాహారం అందించాలని ప్రయత్నించినా ఫలితం విఫలమయ్యింది. తాళాలు తెరిచారు గానీ భోజనాన్ని అందిస్తామని చెప్పినా పిల్లలు ఎవరూ రాలేదు.

వి.కోట మండలం గాండ్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సచివాలయ సిబ్బంది తాళాలు పగలగొట్టారు.

కోట మండలం కొక్కుపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సచివాలయ సిబ్బంది పగలగొట్టారు. వెంకటగిరిలో జేసీ సూచన మేరకు తాళాలు పగలగొడుతున్నామని సిడిపిఒ శంషాద్‌బేగం తెలిపారు. సచివాలయ సిబ్బంది ద్వారా 111 అంగన్‌వాడీ సెంటర్లను ప్రారంబించామన్నారు.

బీగాలు తీస్తున్న సచివాలయ సిబ్బంది

అంగన్‌వాడీ కేంద్రాల్లో దొంగలు పడ్డారు

జిబిఎస్ మణ్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో దొంగలు పడ్డారు. తాళాలు పగలగొట్టి దోచుకెళ్లే అవకాశం ఉంది. 2019లో సిఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని అంగన్‌వాడీలు సమ్మెచేస్తుంటే, పిలిపించి చర్చలు జరిపి హామీలు నెరవేర్చాల్సింది పోయి సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం ఎంతవరకు సమంజసం. ఇచ్చిన మాట నిలబెట్టుకోని ముఖ్యమంత్రులు కాలగర్భంలో కలిసిపోయారు. సుప్రీం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలి. వెంకటగిరిలో సమ్మెలో వడ్డిపల్లి చెంగయ్య, స్వరూపరాణి, మంజుల, ప్రసన్న, అనురాధ నాయకత్వం వహించారు.

ఎంఎల్‌సి సాబ్జీ మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్/ సూళ్లూరుపేట

ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతికి పలువురు సంతాపం తెలిపారు. శుక్రవారం భీమవరం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఆయన మృతికి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి సంతాపం ప్రకటించారు. అంగన్‌వాడీ పోరాటానికి మద్దతు తెలిపేందుకు ఏలూరు నుంచి భీమవరానికి వెళుతుండగా మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ముత్యాలరెడ్డి ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఎంఎల్‌సి అయినా సమస్యల పరిష్కారానికి సాధారణ కార్యకర్తల పనిచేశారన్నారు. తిరుపతి యుటిఎఫ్ కార్యాలయంలో శ్రద్ధాంజలి ఘటించారు. బండి మధుసూదనరెడ్డి, దేవరాల నిర్మల, దండు రామచంద్రయ్య, అవనిగడ్డ పద్మజ, మోహన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. సూళ్లూరుపేటలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జిజె రాజశేఖర్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. సి.చంద్రశేఖర్, కె.ప్రభాకర్ , రమణయ్య, కె.లక్ష్మయ్య పాల్గొన్నారు. మాజీ ఎంఎల్‌సి యండవల్లి శ్రీనివాసులురెడ్డి ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

తిరుపతిలో..

సూళ్లూరుపేటలో..

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకే..!

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ముగిసిన ఆశాల 36 గంటల ధర్నా

ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తోందని, సమస్యలు పరిష్కరించకుంటే ఉధతమైన ఆందోళనకు సన్నద్ధం కావాల్సి ఉంటుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి హెచ్చరించారు. ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తిరుపతిలోని డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద 36 గంటల పాటు ధర్నాను నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ధర్నా విరమణ సందర్భంగా వందలాదిమంది ఆశా వర్కర్ల నుద్దేశించి కందారపు మురళి ప్రసంగించారు. 36 గంటల ధర్నాతో యావత్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లు, డిఎంహెచ్ఓ కార్యాలయాలు దిగ్బంధనమయ్యాయని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా స్పందించని పక్షంలో రాష్ట్రంలో అంగన్వాడీల తరహా లోనే ఆశా వర్కర్లు సమ్మెకు సన్నద్ధం కావాల్సి వస్తుందని, ఆ పరిస్థితి రాకముందే రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లు సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. 18 సంవత్సరాల నుంచి పని చేస్తున్న ఆశా వర్కర్లకు పదివేల రూపాయల వేతనం ఇస్తూ, ఐదు సంవత్సరాలపాటు ఎమ్మెల్యేలుగా పనిచేసే వారికి నెలకు మూడు లక్షల రూపాయల వేతనం ఇవ్వటం, పదవీ విరమణ తర్వాత నెలకు 50 వేల నుంచి 75వేల రూపాయల పెన్షన్ ఇవ్వటం ఏ రకంగా సమంజసమో చెప్పాలని ప్రశ్నించారు. తమ జీవిత చరమాంకం వరకు సామాజిక ఆరోగ్యం కాపాడటానికి తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టిన ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వ వైఖరిని ఆయన తీవ్రంగా నిరసించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నేతలు ఆర్ లక్ష్మి, మునిరాజా, మురళి, గంగులప్ప, ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

'పుడమితల్లి'కి 'పచ్చ బొట్టు'

ప్రజాశక్తి - కెవిబిపురం

మండలంలో ఎక్కడ చూసినా భారీ వర్షాల కారణంగా చెరువులు, కాల్వలు, వాగులు నిండుకుండల్లా ఉన్నాయి.దీంతో రైతులు గత నష్టాలను సైతం లెక్కచేయకుండా భవిష్యత్‌పై ఆశతో మళ్లీ నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో మండలంలోని పంట పొలాలు పచ్చగా కనువిందు చేస్తున్నాయి. నీరు అందేమార్గం లేని బీడు భూములు సైతం పచ్చగా దర్శనమిస్తున్నాయి. కనుచూపు మేరా రోడ్డుకు ఇరువైపులా పచ్చగా కనిపిస్తున్న పంట పొలాలు పుడమితల్లికి పచ్చబొట్టు పెట్టినట్లు ఆహ్లాదంగా తీరి ఉండటం ప్రకృతి ప్రేమికులను కనువిందు చేస్తున్నాయి. ఇదిలా ఉంటే మరో నాలుగు రోజుల్లో వాతావరణ శాఖ అంచనా ప్రకారం వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పడంతో అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్న రైతుల గుండెలు గుబేల్ మంటున్నాయి. గత వారం తుపాను భారీగా నష్టపోయిన రైతులకు ఇంతవరకూ ఎటువంటి నష్టపరిహారం అందలేదు. వెంటనే మరో తుపాను ముప్పు ఉందంటే దిక్కుతోచని స్థితిలో రైతులు అగమ్యగోచరంగా ఉన్నారు.

పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధానికి చర్యలు

తిరుపతి సిటి : స్విమ్స్ ఒపిడి బ్లాక్‌లోని శ్రీ పద్మావతి ఆడిటోరియంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులపై అవగాహన కల్పించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ తెలిపారు. డాక్టర్ ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ సంస్థల్లో లైంగిక వేధింపులు నిరోధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రార్ అపర్ణ బిట్లా మాట్లాడుతూ అన్యాయానికి గురైన మహిళ వయస్సుతో నిమిత్తం లేకుండా పనిచేసే ప్రదేశంలోనైనా, ఆమె ఉంటున్న నివాసంలో అయినా లైంగిక వేధింపులకు గురైతే ఆ ఉద్యోగికి శాశ్వతంగా గాని, తాత్కాలికంగా గాని ఎస్2 ఎఫ్ చట్టం రక్షణగా ఉంటుందన్నారు. ప్రొఫెసర్ ప్రతిభ, డాక్టర్ ఉషా కళావత్, డాక్టర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో రెగ్యులర్ డాక్టర్స్ నియామకం

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు శుక్రవారం ఉదయం 10 గంటలకు స్విమ్స్ డైరెక్టర్ 59 మంది డాక్టర్లకు రెగ్యులర్ నియామక ఉత్తర్వులు అందజేసినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ బిట్లా తెలిపారు. 11, 12, 13 తేదీల్లో సెలక్షన్ కమిటీ ద్వారా నిర్వహించిన ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేశామన్నారు. అందులో ప్రొఫెసర్ పోస్టు -01, అసోసియేట్ ప్రొఫెసర్లు-09, అసిస్టెంట్ ప్రొఫెసర్లు- 49 మంది ఎంపికయ్యారు.

పొట్టిశ్రీరాములు త్యాగం ఆదర్శనీయం

తిరుపతి టౌన్ : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మనందరికీ ఆదర్శనీయమని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఎఎస్ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో అలంకరించి, టెంకాయలు కొట్టి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఎఎస్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావలనే లక్ష్యంతో ఆమరణ నిరాహర దీక్షకు పూనుకొని, తన ప్రాణాలను ఫణంగా పెట్టిన పొట్టి శ్రీరాములును తెలుగు జాతి ఎన్నటికీ మరవదన్నారు. డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎంఈ వెంకట్రామిరెడ్డి, ఆరోగ్యాధికారి డాక్టర్ అన్వేష్ రెడ్డి అర్పించారు.

రైతుభేరికి వెళ్లనీకుండా అడ్డంకులు

ప్రజాశక్తి - పుంగనూరు

'పుంగనూరులో నియంత పాలన సాగుతోందని, పెద్దిరెడ్డి రాజ్యాంగం నడుస్తోందని, పాల రైతుల కడుపు కొడుతున్నారు' అని భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్రయాదవ్ మండిపడ్డారు. సదుం మండల కేంద్రంలో చేపట్టిన రైతుభేరి కార్యక్రమం జరగనీకుండా శుక్రవారం రామచంద్రయాదవ్ ఇంటిని పోలీసులు దిగ్బంధించారు. ఎల్ఐసి కాలనీకి వెళ్లే రహదారులన్నీ పోలీసులు మూసివేశారు. ఆ వీధిలోకి ఎవరు వెళ్లాలన్నా అడ్రస్సు ప్రూఫ్ చూపించాలని నిర్బంధం విధించారు. రామచంద్రయాదవ్ సతీమణి శుక్రవారం గుడికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా వాహనాన్ని లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. కొంతసేపు వాగ్వివాదం తరువాత వాహనాన్ని లోనికి అనుమతించడం గమనార్హం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభేరి కార్యక్రమానికి సిద్ధమై బయలుదేరుతుండగా ఒకటిన్నర గంట ముందు సభకు అనుమతి లేవంటూ నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రభుత్వ వ్యవస్థలన్నీ మంత్రి కోసమే ఉన్నాయని, పేద ప్రజల కోసం పనిచేయడం లేదని ఆరోపించారు.

రామచంద్రయాదవ్ ఇల్లు దిగ్బంధం

మహిళా వర్సిటీని సందర్శించిన వైజ్ఞానిక విభాగాల అధిపతి

ప్రజాశక్తి - క్యాంపస్ : వైజ్ఞానిక విభాగాల అధిపతి, క్లైమేట్, ఎనర్జీ అండ్ సస్టైనబుల్ టెక్నాలజీ విభాగం, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, న్యూఢిల్లీ డా.అనితా గుప్తా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్. ఆచార్య డి. భారతిని కలుసుకున్నారు. ఎస్ఎస్ఐఐఈ – టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ ని కూడా సందర్శించారు. ఎస్ఎస్ఐఐఈ – టిబిఐ ని, స్థాపించింది మహిళా విశ్వవిద్యాలయం, నేషనల్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ బోర్డ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ. ఆమె పర్యటన సందర్భంగా, టిబిఐ బృందంతో ఆమె పరస్పర చర్చలు చేశారు. స్టార్టప్‌లు అభివృద్ధి చేసిన వినూత్న ఉత్పత్తులు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, టిబిఐ ప్రయోగశాలలతో ఆమె ఆకట్టుకుంది. టిబిఐ స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్, నిధి–ప్రయాస వంటి ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం కార్యకలాపాలు తెలిపారు. ఇటువంటి టిబిఐ సందర్శనలు జ్ఞాన మార్పిడికి సహకారాన్ని పెంపొందించడానికి ఒక అద్భుతమైన వేదికగా ఉపయోగపడతాయని, తద్వారా ఈ ప్రాంతంలో ఆవిష్కరణలు, వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తున్నాయని డాక్టర్ అనితా గుప్తా పేర్కొన్నారు.

రూ 22 లక్షలు రికవరీ: డ్వామా పీడీ

ప్రజాశక్తి - బాలాయపల్లి : మండలంలో 2022 నుంచి 2023 లో జరిగిన ఉపాధి హామీ పనులలోరూ 2.27036 లక్షలు అక్రమాలు జరిగాయని డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవా రం బాలాయపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 24 పంచాయతీలకు సంబంధించి 8,860 జాబ్ కార్డులు కలిగిన వారు ఉపాధి హామీ లో లబ్ధి పొందారని తెలిపారు. 2022 నుంచి 2023 లో 355 పనులు జరిగాయని, అన్నారు. ఈ పనులకు రూ .1 కోట్ల 44 లక్షలు ఖర్చు చేశారని చెప్పారు. అందులో 2.270 36 లక్షలు అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందానికి తెలిసిందన్నారు. ఈ సొమ్మును రికవరీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ ప్రమీలారాణి ఏపీఓ ఎస్ మృత్యుంజయ రావు, సోషల్ ఆడిట్ స్టేట్ రిసోర్స్ పర్సన్ నాగరాజు, మండల్ లెవల్ అధికారులు కొన్ని గ్రామపంచాయతీల సర్పం చులు పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయాన్ని ముట్టడించిన తుపాను బాధితులు

ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

తహశీల్దారు కార్యాలయంను ముట్టడించిన వరద బాధితులు

ప్రజాశక్తి -వాకాడు: ఇటీవల మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, వెంటనే తమను ఆదుకోవాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం ఎదుట వాకాడు దుగ్గరాజుపట్నం పంచాయతీ ప్రజలు బైఠాయించారు. విధుల నిర్వహణకు కార్యాలయానికి వచ్చిన ఎంపీడీవో తోట గోపీనాథ్‌ను, తహశీల్దారు నరసింహ మూర్తిని కార్యాలయంలోకి వెళ్లనీయకుండా బాధితులు అడ్డుకుని తక్షణమే తమకు న్యాయం చేయాలని కోరారు. చివరకు రెండు మూడు గంటల తర్వాత ఆర్డీవో కిరణ్ కుమార్ బాధితులను వారించడంతో వారు వెనుతిరిగినట్లు సమాచారం.

పేరుకుపోయిన చెత్త

- పారిశుద్ధ్యం అధ్వానం- నిద్రావస్థలో అధికారులు

ప్రజాశక్తి -రేణిగుంట : పంచాయతీలో రేణిగుంట మేజర్ పంచాయతీలో చెత్త పేరుకుపోయి చెత్త పంచాయతీగా దర్శనమిస్తోంది. రేణిగుంట పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వీధిలో చెత్త ఎక్కడపడితే అక్కడ అధ్వానంగా కనిపిస్తోంది. అందులో భాగంగా పోస్ట్ ఆఫీస్ వీధిలోని సినిమా హాలు వద్ద చెత్త నిల్వ ఉన్నప్పటికీ ఇటు పంచాయతీ కార్మికులు కానీ, అధికారులు కానీ స్పందించలేదు. దీనికి తగ్గట్టు రోడ్లు అధ్వానంగా మారాయి. ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు ఇటు బుగ్గ వీధిలోనూ ఎనిమిదో వార్డు, మూడో వార్డు పోలీసు లైన్ వీధిలో నీళ్లు నిలిచిపోయి రాకపోకలకు చాలా ఇబ్బంది కలిగిస్తోంది. మురుగు కాలువలను శుభ్రం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా పోస్ట్ ఆఫీస్ వీధిలోని మార్కెట్ వద్ద పెద్ద వర్షం కురిస్తే మహానదిలా ఏర్పడి ఇటు వ్యాపారస్తులకు, స్థానికులకు ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతోంది. అపరిశుభ్రత కారణంగా రేణిగుంట పట్టణంలో చాలా చోట్ల దోమలు ఎక్కువైనప్పటికీ పంచాయతీ వారు, అధికారులు తగు చర్యలు చేపట్టలేని దుస్థితి ఎదురవుతోంది. టైఫాయిడ్, నిమోనియా చికెన్ గున్యా, డెంగీ, మలేరియా లాంటి విష జ్వరాలు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. రేణిగుంట బస్టాండ్ వద్ద గతంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను ప్రస్తుతం మూసివేయడంతో ప్రయాణికులు కాలకృత్యాలు తీర్చుకోలేని దుస్థితి ఏర్పడింది. బస్టాండ్ వద్ద చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకుపోయి దుర్వాసన రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులు ఇకనైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


పట్టణంలో పేరుకుపోయిన చెత్త

మూసివేతకు గురైన మరుగుదొడ్లు

తాగు నీటిని పునరుద్ధరిస్తాం :ఎమ్మెల్యే

* పైపులైను మరమ్మతు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : తుపాను కారణంగా మరమ్మ తులకు గురైన తాగునీటి పైపు లైనుకు వెంటనే మరమ్మతులు చేపట్టి తాగు నీటిని పున రుద్ధరిస్తామని ఎమ్మెల్యే వరప్రసాద రావు పేర్కొన్నారు. పట్టణంలోని విష్ణుశ్వరపురంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పైపులైను మరమ్మతులను అధికారులు చేపట్టారు. పది రోజులుగా గూడూరు పట్టణంలోని పలు ప్రాంతాలకు తాగునీరు సరఫరా కావడంలేదు. ఈ పైపులైను పనులను ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు శుక్రవారం పరిశీలించారు. కమిషనర్ వెంకటేశ్వర్లును వివరాలు అడిగి తెలు సుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తుపాను కారణంగా వరదనష్టం ఎక్కువగా వుందని, వాకాడు మండలానికి సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చి ప్రజలను రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారన్నారు. సాయం అందిస్తున్నామని పైపులైన్లు దెబ్బతినడంతో తాగునీటి సరఫరాకు ఆగిందని, వెంటనే మరమ్మతులు చేయించి నీటిని పునరుద్ధరిస్తామన్నారు. ఈ కార్య క్రమం లో నాయకులు అజీజ్ ఖాన్, అన్నం మురళి ,సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వ హించా రు. మొదట పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, నాయకులు పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువగా ఉందని, నారా లోకేష్ చేపట్టిన యువగళం ఈ నెల 20వ తేదీ నెల్లూరు నియోజకవర్గంలోని భోగాపురం మండలం పోలేపల్లిలో నిర్వహించే ముగింపు ఎన్నికల శంఖారావానికి నియోజకవర్గం నుండి అధిక సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపు నిచ్చారు. రవాణా సౌకర్యం ఉందన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, వెంకటేశ్వర్లురెడ్డి, సర్వోత్తమరెడ్డి, లీలావతి, శ్రావణి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

రికార్డులు తనిఖీ చేస్తున్న డిఎస్పి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ ను డీఎస్పీ శ్రీనివాస రావు శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. స్టేషన్ లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీ చేపట్టి నట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ తనిఖీల్లో పుత్తూరు సీఐ లక్ష్మీనారాయణ, పిచ్చాటూరు, కేవీబీపురం ఎస్ఐలు వెంకటేశ్వర్లు, సునీల్, డీఎస్పీ కార్యాలయ పోలీసులు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సులో పొట్టిశ్రీరాముల వర్ధంతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని కపిలి తీర్థం వద్ద టాస్క్ ఫోర్సు కేంద్ర కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఎస్పీ చక్రవర్తి పుష్పాంజలి ఘటించారు. ఎస్పితో పాటు ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ రఫీ, ఆర్ఎస్ఐలు పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. ఎస్పీ చక్రవర్తి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసుకున్నారని, సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకుని భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పాటుపడ్డారన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం లోని రామగిరి గ్రామంలో 40 కుటుంబాలకు క్రీస్తు సంఘ పాస్టర్ శేఖర్ రవి శు క్రవారం చీరలు, దుప్పట్లు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ యేసు క్రీస్తు జన్మదిన వేడుకలు సందర్భంగా క్రిస్మస్ ముందస్తు పేదవారైన కొంతమందికి సహాయం చేయాలని అందులో భాగంగా 40 కుటుంబాలకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశామని తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలంలోని మేర్లపాక గ్రామపంచాయతీ ఎస్టి కాలనీ లో భారీ వర్షాలకు ఐదు ఇల్లులు పూర్తిగా దెబ్బతిన్నాయి. వైసిపి ఏర్పేడు మండల వైసీపీ ఇన్చార్జ్ కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 2500 రూపాయలు చొప్పున నగదును ఇప్పిం చారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ ప్రజలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని రాజీవ్ నగర్ కు చెందిన వైసిపి సానుభూతిపరులైన 150 కుటుంబాల వారు శుక్రవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, తల్లి బృందమ్మ సమక్షంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారంతా టిడిపి కండువాలు కప్పుకున్నారు. టిడిపి అధికారంలోకి రాగానే శ్రీకాళహస్తి ప్రాంత యానాదుల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య, రత్నమ్మ పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర యూత్ కార్యదర్శిగా ముప్పాళ

ప్రజాశక్తి-వెంకటగిరి: వైసిపి నూతన ఏర్పాటు చేసిన యువజన విభాగానికి వెంకటగిరి వాసి ముప్పాళ సుబ్రమణ్యం రాష్ట్ర కార్యదర్శి ఎన్నుకున్నారు. విజయవాడలో పార్టీ సెంట్రల్ కార్యాలయంలో బైరెడ్డి సిదార్ధరెడ్డి రాష్ట్ర అధ్యక్షులుగా పార్టీ నియమించారు. తిరుపతిజిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలతో కలిసి నూతనంగా ఎన్నుకున్న రాష్ట్ర కార్యదర్శిని ఆపార్టీ అన్నీ విభాగాల కోఆర్డినేటర్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోరారు.

భూ నష్ట పరిహారం చెల్లించండి

బాధిత రైతుల నిరసన, రిలే దీక్ష



ప్రజాశక్తి- వరదయ్యపాలెం: భూ నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ మండ లంలోని రాచెర్ల గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం రిలేదీక్ష, రాస్తారోకో నిర్వహించారు. మండ లంలోని రాచెర్ల గ్రామానికి చెందిన 75 మంది రైతులకు ప్రభుత్వం ద్వారా, అపోలో పరిశ్రమకు భూములు ఇచ్చారు. ఈ క్రమంలో పరిశ్రమ నుండి రైతులకు రావలసిన పరిహారం ఇప్పటికీ అందక పోవడంతో అనేక మార్లు పరిశ్రమ యజమానుల వద్ద ప్రభుత్వ అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగి తిరిగి విసిగిపోయిన రైతులు ఒక్కసారిగా నిరసనకు దిగారు. రైతుల నిరసనకు బి ఆర్ అంబేద్కర్ యస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్, వైసీపీ రాష్ట్ర యస్‌సి సెల్ కార్యదర్శి బందిల బాలయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా రైతులకు పరి హారం ఇవ్వకపోవడం దారుణమని, ఈనెల 30వ తేదీ లోపు పరిహారం ఇవ్వకపోతే సత్యవేడు గాంధీ బొమ్మ వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపడుతామని ఆయన హెచ్చరించారు. రాచర్ల ఆర్‌బికె వైస్ ఛైర్మన్ భూషణం మాట్లాడుతు వైసిపి ప్రభుత్వపెద్దలు, యస్సి, యస్టీ లను చులకన భావంతో చూస్తూ, తమకు రావ లసిన పరిహారాన్ని నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పాండురు, వికేఆర్వె కాలనీకి చెందిన దళితులను చిన్న చూపు చూస్తున్నారని, పేదలైన తమ కు ఇంతవరకూ నష్ట పరిహారం రాకుండా అధికారులు తమ చుట్టూ తిప్పుకుంటున్నారని ఆవేదన చెందారు. ఇటీవల తమ తండ్రి అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తే ఖర్చులకు లేక పరిహారం కోసం ఎదురు చూశామని, కానీ ఆయన మరణించాడని వాపోయారు. ఇప్పుడు ప్రస్తుతం తన భర్త నడుం నొప్పులతో బాధ పడుతూ మంచం మీద వున్నారని ఇప్పటి కైనా ప్రభుత్వ అధికారులు తమ ప్రాణాలతో చెలగాటం ఆడకుండా తగిన పరిహారం ఇవ్వాలని మహిళ ఆవేదన వ్యక్తం చేశారు.

రిలే నిరాహార దీక్ష

ఈ సందర్భంగా బాధిత రైతులు రిలే నిరాహార దీక్ష చేపట్టడంతో వరదయ్యపాళెం, సత్యవేడు రహదారి మార్గాన భారీగా వాహన రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ నాగార్జునరెడ్డి సంఘటన స్థలానికి ఏఎస్ఐ షణ్ముగం ను పంపించారు. ఆయన అక్కడికి చేరుకుని బాలయ్య తో మాట్లా డారు. బాలయ్య దీక్షను విరమించకపోవడంతో తహశీల్దార్ గౌరీ శంకర్ తో చరవాణిలో మాట్లాడించడంతో ఈ నెల ఆఖరు లోపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో దీక్ష విరమింపజేసి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో మునస్వామి, రెడ్డిప్రసాద్, చెంగయ్య, చంద్రయ్య, తొండ సురేష్, జేమ్స్, మహిళలు పాల్గొన్నారు.

మహిళా పాడి రైతుల సంక్షేమమే శ్రీజ ధ్యేయం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు



ప్రజాశక్తి -రామచంద్రపురం: భారతదేశంలోనే మహిళా పాడి రైతుల ఆధ్వర్యంలో నడిచే ఏకైక సంస్థ శ్రీజ పాల ఉత్పత్తుల సంస్థ అని పిఐబి ఎగ్జిక్యూటివ్ నిరంజన్ అన్నారు. మండలం రాయలచెరువు గ్రామంలో శుక్రవారం శ్రీజ పాల ఉత్పత్తిదారుల మహిళ సంఘాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీజ సంస్థ పాల ఉత్పత్తిదారులకు మెరుగైన సేవలు అందిస్తూ గరిష్టంగా అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఏరియా అసిస్టెంట్ మేనేజర్ నల్లపరెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు బోనస్ డివిడెంట్ తో పాటు శ్రీజ సంస్థ ద్వారా పశువులదానా,వెటర్నరీ మెడిసిన్ రాయితీతో అందిస్తున్నామని తెలిపారు. పశువుల గర్భధారణకు గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ద్వారా ఇంజక్షన్లను కేవలం 200 రూపాయలకే శ్రీజ సంస్థ అందిస్తోందన్నారు. పాడి రైతులకు తమ సంస్థ ద్వారా బ్యాంకు సహకారంతో పాడి పశువుల కొనుగోలు కు రుణా లు ఇస్తుందని తెలిపారు. శ్రీజ మహిళా పాల ఉత్పత్తిదారుల సంస్థలో తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో లక్ష ఇరవై వేల మంది మహిళలు సభ్యులుగా ఉన్న ఏకైక సంస్థ అని తెలిపారు. రోజుకు 7 లక్షల లీటర్ల పాలు సేకరిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పనిచేస్తోందని పేర్కొన్నారు. శ్రీజ సంస్థ ఉత్పత్తి చేసిన శీతల పానీయాలను మహిళలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీజ కంపెనీ కార్యనిర్వాహణ అధికారి తిమ్మప్ప, రాజేంద్ర బాబు, నిశాంత్ సూపర్వైజర్లు శ్రీరాములు, సుబ్రమణ్యం, మహిళలు పాడి రైతులు పాల్గొన్నారు.

తుపాన్ బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి -కోట: కోట మండలంలోని పలు పంచాయతీల్లో తుపాన్ పరిహారం అందజేసే ప్రక్రియలో అందరికీ సమన్యాయం జరగడం లేదని పలు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుపాన్ వల్ల అన్ని కులాలు వారు నష్టపోయారని, అయితే స్థానిక అధికారులు ఎస్టీ లకు మాత్రమే బియ్యం, సరుకులు,నగదు అందజేస్తున్నారని మిగతావారి పట్ల చిన్న చూపు చూస్తున్నారని, నాయకులపై ధ్వజమెత్తుతున్నారు. పలు పంచాయతీల్లో సమానంగా ఇవ్వాల్సి ఉన్నప్పటికి, పలు పంచాయతీల్లో నగదు, సరుకులు ఇవ్వడానికి స్థానిక నాయకులు ఇబ్బందిగా ఉంటుందని తల పట్టుకుంటున్నారు.అందరికి సమానంగా ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు. ఈ క్రమంలో కోట మండలం గూడలి పంచాయతీ లోని ప్రకాశం కాలనీ లో పలు ఎస్టీ కుటుంబాలు కోట తహసీల్దార్ కార్యాలయం వద్ద చేరి తుపాన్ వల్ల నష్టపోయిన తమకు పరిహారం అందలేదని ఆందోళన చేపట్టారు.అంతేకాకుండా అర్హులైన ప్రతిఒక్కరికీ పరిహారం అందేలా న్యాయం చేయాలనీ అధికారులు, స్థానిక బాధితులు కోరుతున్నారు.

పబ్లిక్ పరీక్షల మార్కులే ఉన్నత విద్యకు తొలిమెట్టు ..

ప్రజాశక్తి- తిరుపతి సిటీ : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో సాధించే మార్కులే ఉన్నత విద్యకు తొలి మెట్టు అని భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ అన్నారు. 2023 -24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న తిరుపతి జోన్ భాష్యం విద్యార్థులకు అవగాహన కలిగించడానికి స్థానిక బైరాగిపట్టెడ లో ఉన్న సిపిఐ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ,నిర్దేశకుల మైఖేల్ రాజు,సీఈవో హనుమంత్, జోనల్ ఇన్చార్జి లక్ష్మణ్ సమక్షంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా భాష్యం పాఠశాల చైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో సాధించే మార్కులే ఉన్నత విద్యకు తొలిమెట్టు అని,దీని దృష్టిలో పెట్టుకుని పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గత ఏడాది కంటే ఈ ఏడాదిలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు,విద్యార్థులకు సూచించారు. మంచి ప్రణాళికలు సిద్ధం చేయాలని సబ్జెక్టుల వారీగా నైపుణ్యాన్ని పెంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచే లక్ష్యంతో ముందుకెళ్లాలని తెలిపారు. ఉత్తమ ఫలితాలతో పాటు అత్యధిక మార్కులు సాధించాలని ప్రత్యేక తరగతులు నిర్వ హించాలని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరీక్షలకు సన్నద్ధం చేయాల న్నారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉండాలన్నారు. పరీక్షల తేదీ ఖరారు అయిందని ఇంక ఉన్న కొద్ది సమయంలో పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావా,లో ఆరోగ్యం విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ఒత్తిడిని ఎలా అధిగమించాలి పరీక్ష రాసే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, మొదలైన విషయాలను గురించి విద్యార్థులకు తెలిపారు. వారు కోరుకున్న మంచి భవిష్యత్తుకు ఇదే పునాది అని అందరూ మంచిగా చదివి విజయ శిఖరం సాధించాలని తెలిపారు. తర్వాత విద్యార్థులు కలిసి చైర్మన్ భాష్యం రామకృష్ణ తో ఫోటో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్స్ శ్రీనివాసులు బాలాజీ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పోతు మురళీధర్

ప్రజాశక్తి - క్యాంపస్ : వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్వీ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి పోతు మురళీధర్ నియమితులయ్యారు. మురళీధర్ వైయస్సార్ మరణాంతరం జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ వారి మీద అభిమానంతో పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. గతంలో వారు యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గా నిన్నటి వరకు యూనివర్సిటీ ఇన్చార్జిగా వ్యవహరించారు. పార్టీ కోసం పనిచేసిన తనకు మంచి పదవిని ఇచ్చి గుర్తింపును ఇచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా పోతు మురళీధర్ మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, విద్యార్థి నాయకుడు హరిప్రసాద్ రెడ్డికి పత్రికా ముఖంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా తాను గతంలో పనిచేసిన విధంగానే పార్టీ కోసం అహర్నిశలు సేవలంది స్తానని అన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయిలో గొప్ప బాధ్యతలు అప్పజెప్పిన నా ప్రియతమ నాయకుల నమ్మకాన్ని నిలబెట్టేందుకు పార్టీ కోసం నిరంతరం నా సాయశక్తులా కృషి చేస్తానన్నారు. విద్యార్థుల సమస్య లపై వెంటనే స్పందించి, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తా నన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల పక్షపాతి ప్రభుత్వంగా, రాష్ట్రంలో నిరుపేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసే ప్రభుత్వంగా అధికారుల సమ న్వయంతో ముందుకు సాగుతుందన్నారు.

విద్యార్థులకు మరింత చేరువుగా ఎన్ఎస్ఇ

ప్రజాశక్తి తిరుపతి సిటీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియాస్ సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సెగ్మెంట్ ఉన్నతి ఫౌండేషన్ ద్వారా దేశంలో మొట్టమొదటి లిస్టింగ్ వేడుకతో ఒక చారిత్రాత్మక క్షణాన్ని నమోదు చేసి, విద్యార్థులకు మరింత చేరువైందని ఆ సంస్థ సెబీ హోల్ టైం మెంబర్ అశ్విని భాటిగా తెలిపారు. స్థానికు ఓ ప్రైవేటు హోటల్ లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటి జాబితా సుమారు రూ. 1.8 కోట్ల నిధుల సమీకరణను చూసింది. ఇది ఎస్జిబిఎస్ ఉన్నతి ఫౌండేషన్ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి వివిధ రాష్ట్రాలలో ఉన్న ప్రభుత్వ కళాశాలల కు చెందిన 10,000 మంది ఫైనల్ ఇయర్ గ్రాడ్యుయేట్లకు శిక్షణ ఇవ్వడానికి వీలు కల్పిస్తుందన్నారు. మన సమాజంలో సానుకూల మార్పును సృష్టించే సామాజిక వెంచర్‌లను గుర్తించడానికి, మూల్యాంకనం చేయడానికి, మద్దతు ఇవ్వడానికి పెట్టుబడిదారులకు పారదర్శకమైన, విశ్వసనీయమైన యంత్రాంగాన్ని అందించడం దీని లక్ష్యం' అన్నారు. చైర్మన్, సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అడ్వైజరీ కమిటీ డాక్టర్ ఆర్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎస్ ఎస్ ఈ ఆఫ్ ఇండియా గ్లోబల్ బెంచ్‌మార్క్‌గా మారేలా చూసుకోవడం మనందరి సమిష్టి బాధ్యత' అన్నారు. ఎన్ఎస్ఈ ఎండి, సీఈఓ ఆశిష్‌కుమార్ చౌహాన్ మాట్లాడుతూ ఎన్ఎస్ఈ లిస్టెడ్ కంపెనీలు గత మూడు దశాబ్దాలుగా మార్కెట్‌లలో సామాన్యుల భాగస్వామ్యం ద్వారా సంపద సృష్టి, ఉద్యోగాల సృష్టి, మొత్తం ఆర్థిక వృద్ధి రూపంలో సామాజిక ప్రభావాన్ని సృష్టించాయి. సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్‌తో, ప్రభావం చాలా రెట్లు పెరగనుంది' అన్నారు. ఈ సమావేశంలో అమిత్ చంద్ర, అజిత్ కేసరి పాల్గొన్నారు.

బాలింతలకు కిట్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సేవాసంస్థ ప్రతినిధులు

బాలింతలకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజెపి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు శుక్రవారం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఎస్ఎల్ఎన్ స్వామి మాట్లాడుతూ బాలింతలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. శిశువులకు తల్లి పాలే శ్రేష్టమని పేర్కొన్నారు. క్లబ్ సభ్యుల సహకారం మరువలేనిదన్నారు. అనంతరం ప్రాజెక్ట్ ఛైర్మన్ మురళీనాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన డెల్టా పబ్లికేషన్ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో సభ్యులు పసుపులేటి ప్రసాద్, పైడిమర్రి రాజేంద్ర, బి పెంచలరాజు, జోన్ ఛైర్మన్ వై గురునాథం , డెల్టా పబ్లికేషన్స్ స్టాఫ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

ఉపాధి పనులపై అవగాహన

ఉపాధి పనులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: ఉపాధి హామీలో మేట్ల పాత్ర కీలమని ఉపాధి ఏపీఎం భానుప్రియ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మేట్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలు పని చేసే చోట మేట్లు కొలతలు వేసే విధానం, మస్టర్ వేసే విధానం. యాప్‌లు అప్‌లోడ్ చేసే విధానంపై అవగాన కల్పించారు. అంతే కాకుండా రూ.257 కూలీ వచ్చే విధంగా పనులు చేసేలా కూలీలకు అవగాన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీఏ మధుసూదన్ పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాలకు సీఎం జగన్ భరోసా: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: మండలంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న 'ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలి?'లో భాగంగా చివర రోజు గురువారం నెరబైలు, యర్రావారిపాలెం, ఉదయమాణిక్యం, కూరపర్తివారిపల్లి, చెరుకువారిపల్లి పంచాయతీలలో మూడు సభలకు హాజరైన మోహిత్ రెడ్డికి మండల నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి మాట్లాడుతూ కులమత రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మండల అభివృద్ధి కోసం పలు దఫాలుగా నిధులు కేటాయించి మండల అభివృద్ధికి కృషి చేశామన్నారు. గడిచిన 4 సంవత్సరాల 9 నెలల కాలంలో జగనన్న పథకాలన్నీ అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్న చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, సర్పంచులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని ఆయన గెలుపు బాధ్యత మనం దరిపై ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు పిలుపు నిచ్చారు. 'బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా చలపతి నాయుడు శుక్రవారం తొట్టంబేడు మండలంలోని పెద్ద కనపర్తి లో పర్యటిం చారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టారు. జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు వ్యత్యాసాన్ని గమనించాలని సూచించారు. జగన్ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు అధఃపాతాళానికి చేరుకుందని, బాబు వస్తేనే రాష్ట్రం ఒడ్డున పడుతుందని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట రామయ్య, బత్తెమ్మ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

కోట ఎస్ఐ నాగబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -కోట : కోట మండలానికి సబ్ ఇన్స్పెక్టర్‌గా పి.నాగబాబు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కోట లో విధులు నిర్వహించిన పుల్లారావు ను గూడూరు వన్ టౌన్ కు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కోట పోలీస్ స్టేషన్ కు నియమించిన ఎస్ ఐ పి.నాగబాబు గతంలో ఐదు సంవత్సరాల క్రితం కోట లో ట్రైనీ ఎస్ ఐ గా విధులు నిర్వహించారు.

యాంటీ ర్యాగింగ్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో 23వ డివిజన్ కి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేతులు మీదుగా రాగింగ్ నిషేధిస్తూ యాంటీ రాగింగ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు కాలేజీల్లో అందరూ ఒక కుటుంబం లాగా కలిసి ఉండాలని ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని అన్న తమ్ముడులాగా, అక్క చెల్లెలులాగా ముందుకు సాగి ఉన్నత శిబిరాలని చేరుకుంటారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నాగేంద్ర, ముని ,నరేష్, గౌతమ్, పవన్ ,బోస్, గౌతమ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు గాలికి

-విద్యుత్ తీగలను లాక్కెళ్లిన లారీ - స్థానికుల భయభ్రాంతులు

ప్రజాశక్తి -రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని పోలీసు వీధిలో శుక్రవారం సాయంత్రం ఒక పెద్ద లారీ లోడు వచ్చి ఇటు విద్యుత్ తీగులను లాక్కెళ్లింది. దీంతో ఓ ఇంటిలో కరెంటు మీటర్ కూడా బయటకు వచ్చేసింది. దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. పట్టణాలలో లారీ లోడ్లు రాత్రి 10గంటలు దాటిన తర్వాత వచ్చి తమ లోడును దింపుకొని వెళ్లడం యధావిధిగా సాగుతోంది. అయితే ఇటీవల కాలంలో ప్రభుత్వ నిబంధనలు విస్మరించి వేళ కాని వేళల్లో లారీలోడ్లు ఎక్కువగా పట్టణంలోకి ప్రవేశించి ఇటు స్థానికులకు తీవ్ర ఇబ్బందుల్ని కలిగిస్తున్నాయి. రేణిగుంట నడిబొడ్డులో ఉన్న మంచినీళ్ల గుంట పక్కన వినాయక ట్రేడర్స్ కంపెనీకి రోజూ కొన్ని 30 40 లారీలు వస్తుంటాయి. ఇవి ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ ప్రాంతంలో స్కూళ్లు ఉండడంతో చిన్న పిల్లలు తిరుగుతూ ఉంటారు. జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కాలంలో ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మరును ఒక లారీ లోడు ఢీకొని విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయితే ఈ లారీలు పట్టణంలోకి టైం కానీ టైం లో వస్తున్నప్పటికీ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో తెలియడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇటు పోలీసులు కాని, పంచాయతీ వారు కాని తగిన చర్యలు చేపట్టడం లేదు. .ఇకనైనా ప్రభుత్వ అధికారులు చొరవ చూపించి లారీలను జనసందోహం లేని వేళల్లో అనుమతించాలని స్థానికులు కోరుతున్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలోని బొప్పరాజు పల్లి గ్రామ సమీపంలో బుగ్గ వంక వద్ద మ్యాంగో గార్డెన్లో పేకాట స్థావరంపై తిరుపతి స్పెషల్ టీం పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్పెషల్ టీం పేకాట ఆడుతున్న స్థావరాన్ని రహస్యంగా తెలుసుకుని దాడి చేశారు. ఈ దాడిలో ఏడు గురు పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. వారి నుండి రూ. 32 వేల రూపాయలు నగదు, మోటార్ సైకిల్, 8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గిరిబాబు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడిన వారిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్ సి పురం పోలీసులు తెలిపారు.

కబ్జా స్థలాన్ని కాపాడండి..

తహశీల్దారుకి అఖిల పక్ష నాయకుల వినతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలో కబ్జాకు గురవుతున్న స్థలాన్ని కాపాడాలని అఖిల పక్ష నాయకులు తహశీల్దారు పరమేశ్వర స్వామికి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని నంది మంగళం లెక్క దాఖలో సర్వే నంబర్.6/3.6/4.6/5.6/6 విస్తీర్ణం ఎ 3 హెక్టార్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, ఈ స్థలాన్ని ప్రభుత్వం అద్దెకు, లీజుకు ఇవ్వకూడదని ప్రభుత్వ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, కోట్ల విలువైన భూములు అక్రమాలకు గురికాకుండా సర్వే చేసి హద్దులు చూపి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, సిపిఐ పట్టణ అధ్యక్షులు డి మహేష్ పాల్గొన్నారు.

రసాయనశాస్త్రంలో మాధురికి డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర పరిశోధక విద్యార్థి చాగోని మాధురికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి మునీ దామా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రసాయనశాస్త్ర విభాగ ఆచార్యులు జి మాధవి పర్యవేక్షణలో "డిజైన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ నానో స్ట్రక్చర్డ్ మెటీరియల్స్ అండ్ ఎలక్ట్రో కెమికల్ సెన్సార్ ఫర్ ది ఎనాలిసిస్ ఆఫ్ బయో మాలిక్యుల్స్ అండ్ డ్రగ్స్' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇందుకు ఆమెకు రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేశామని తెలిపారు. సి మాధురి పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని అనేక పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈమె పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించారు. మాధురికి డాక్టరేట్ రావడం పట్ల రసాయన శాస్త్ర విభాగపు ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధక మిత్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: విద్యాశాఖ సర్వశిక్షా అభియాన్‌లో ఒప్పంద పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని స్థానిక మండల విద్యాశాఖ అధికారులు, వై సత్యనారాయణ , బి.గోపీనాథ్ లకు శుక్రవారం సమ్మె నోటీసును, వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ ఉద్యోగులు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించకపోతే డిసెంబర్ 16వ తేదీ నుంచి 19 తేది వరకు పెన్ డౌన్, డిసెంబర్ 20 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ హేమంత్ , కంప్యూటర్ ఆపరేటర్ రాధ, మెసెంజర్స్ స్టేట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రవి, సిఆర్ ఎమ్టిలు శ్రీరాములు , ప్రవీణ్, మధు, ఐఈఆర్టీఎస్. వెంకటరమణ, రమణయ్య పాల్గొన్నారు.

అద్దె చెల్లించని వారిపై చర్యలు: పంచాయతీ సెక్రటరీ

ప్రజాశక్తి -కోట : కోట పంచాయతీ పరిధిలోని ఆర్టీసీ సమీపంలో ఉండే పంచాయతీ కొట్లకు అద్దె తక్షణమే సకాలంలో చెల్లించాలని కోట పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక కోట పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలనుండి పంచాయతీకి అద్దె చెల్లించడం లేదని, ప్రస్తుతం కోర్టు పంచాయతికి చెందుతుందని తీర్పు వచ్చిందని, ఇప్పటికే దుకాణాదారులకు నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఆర్టీసీ, పంచాయతీ కి మధ్య వివాదాలు ఉన్నప్పటికీ కోర్టు తీర్పు ను బట్టి షాపు యాజమాన్యం సకాలంలో అద్దె చెల్లించాలని లేదంటే చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని గుర్తు చేశారు.

IN THE COURT OF THE 5th ADDITIONAL DISTRICT JUDGE : TIRUPATI
A.S.NO: 126/2019

N.Muddulu ...Appellant
V/s
N.Radhaiah (died) and others ...Respondents

NOTICE TO RESPONDENTS 6 TO 8:

R6) N.Sunitha W/O N.Yuvaraja
R7) N.Mana Smitha D/O N.Yuvaraja, Minor,
R8) N.Manoj, S/O N.Yuvaraja, Minor,
Nos: 7 and 8 are minors rep. by their natural guardian/mother/next friend, respondent No: 6 above, all are residing at D.No.8-526, Krishnapuram Village & Post, Renigunta Mandal, Chittoor District.

Please take Notice that the above appeal is filed and against judgment and decree passed in O.S.No: 226/2015 on the file of 1st AJCJ, Tirupati and I.A.No: 454/2019 and it stands posted to 21/12/2023 for your appearance. If you fail to appear in person or through an advocate and file your objections if any on the said date at 10-30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU, Advocate, Tirupati